SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 72, number 7 (Oct 27, 1978)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక

27-10-78
75 పైసలు



## పై వారమే!
# దీపావళి ప్రత్యేక సంచిక!

# ఉత్తరాలు

### సినిమా

ఇటీవల పత్రికల్లో సినిమా నటి శ్రీమతి జమున చేసే ప్రకటనలను చూస్తుంటే నవ్వాలో ఏడవాలో అర్థం కావడంలేదు. ఎందుకంటే ఈ నటీమణికి "అమ్మ" పాత్రలు చేయడం ఇష్టంలేదట; ఇంకా గ్లామరస్ పాత్రలే ధరిస్తాననడం హాస్యాస్పదం: ఏం-అంజలీదేవి, సావిత్రిగార్ల కన్నా గొప్ప నటా? అసలు 45 ఏళ్ళ పైబడ్డ ఒక స్త్రీ నిజ జీవితంలో ఏ పాత్రకు సరిపోతుంది: అంతగా ఆవిడకి అమ్మ పాత్రలను ధరించడానికి ఇష్టంలేకపోతే- పరిశ్రమకు గుడ్‌బై చెప్పొచ్చుగా! అసలు మన తెలుగు పరిశ్రమలో ముసలి హీరోలు చేసే సరసాలే చూడ్లేక పోతున్నాం: అది చాలదన్నట్లు ఇప్పు డీపెడదాక గోల.

పి. ఉలిగయ్య, మునిరాబాద్ (రాయచూర్)

### సామాన్యుని సణుగుడు

6-10-78 పత్రికలో సామాన్యుని సణుగుడు" హైలైట్ నిజంగా వీరాజీగారు చెప్పినట్లు విద్యార్థులు రాజకీయ విషయాలలో దూరి, కులమత వైషమ్యాలకు లొంగి, ప్రతిసర్గంలో నడువవలసిన వారు ఒక "సమిధ"గా మారి బలై పోతున్నారు. ఈ నిరంతర సమరంలో సామాన్యుని చదువులు కొండెక్కినట్టే. వాళ్ళపైనే ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రుల గతేమిటి. విద్యాలయాలలో మార్పు విద్యా విధానంలో మార్పు తప్పక రావాలి. అది వచ్చిననాడే అందరికీ మంచిది. ఈపత్రికలో కొసమెరుపు' చిన్న కథయినా చక్కగావుంది. ఉద్యోగంకోసం సూర్యకుమారి, రాంబాబుల వంటి యువతీ యువకులు ఎన్ని పాట్లు పడు తున్నదీ, జీవితాంతము ఇంటర్వ్యూలకి వెళ్ళ డంతోటే సరిపోయినవారు నిజ జీవితంలో చాల మంది వున్నారు. అసలు "ఇంటర్వ్యూ"ల పద్ధతి, అందులో రిజర్వేషన్సు మారితేగాని నిరుద్యోగ సమస్య తీరదు.

పై. లక్ష్మి (విజయవాడ)

### సీరియల్

6-10-78 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కృష్ణంరాజు, జయసుధ - ముఖచిత్రంతో వెలువడిన పత్రిక చాలా బాగుంది. రాగద్వేషాలు సీరియల్ చాలా బాగుంది. కార్టూన్స్ కడుపుబ్బ నవ్విస్తున్నవి. కథల్లో ఎలక్షన్లొస్తున్నయ్ కథచాలా బాగుంది.

రుద్రారం నరసింహాచారి [కోసి]

### కథలు

నటి "శ్రీవిద్య" ముఖచిత్రంతో వెలువడిన ఈ వారం పత్రిక చాలా హైలైట్. కథలు "దగుల్బాజీ". "ఆమెకథ". "సేల్స్‌మేన్" చాలా బాగున్నాయి. కార్టూన్లు చాల తక్కువ వేస్తున్నారు: ఎక్కువగా వేస్తారని ఆశిస్తున్నాను.

టి. కృష్ణమూర్తి. (ఏటికొప్పాక)

* * *

ఈ వారం పత్రికలో ప్రచురితమైన రెండు కథలూ చాలా బాగున్నాయి. ముఖ్యంగా ప్రతాప రవిశంకర్‌గారి "కొసమెరుపు" వాస్తవానికి చాల దగ్గరగా ఉంది.

లోకంపోకడ-ఊమెన్‌గారి కార్టూన్లు చూడగానే రాజకీయపు వ్యంగ్యాలన్నీ అర్థమై పోతున్నాయి.

"పైప్పులో వరదాలు" చాల విజ్ఞానదాయకంగా ఉంది. అయితే "ఈనాటి వనితాలోకం" లేకపోవడం తీరని లోటుగా కన్పించింది.

గుల్‌సుమ్‌బీ, సాధక్‌బీ, నూర్జహాన్ బేగమ్, ముంతాజ్. [అనంతపురం.]



నెల్లూరులో జరిగిన అక్కినేని జన్మదిన సందర్భంగా సినీ సంగీత దర్శకులు శ్రీ విజయా క్రిష్ణమూర్తిగారిని సన్మానిస్తున్న నెప్టా అధ్యక్షుడు సుందరం మిడ్డి.


**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 27-10-'78
కాళయుక్తినామ సం. ఆశ్వయుజ బ. ఏకాదశి
సంపుటము 72 : సంచిక 7
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003


## విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ:
'కుమార రాజా'లో జయప్రద


కథలు :

ఇంటర్వ్యూ ... 14
అపుత్రస్య... ... 30

సీరియల్ కథలు :

రాగద్వేషాలు ... 7
నగరంలో ముగింపు ... 18

వ్యాసాలు, శీర్షికలు :

ఉత్తరాలు - 4, జి. వి. జి. పేజీ-23, సినిమా - 27, హైదరాబాద్ సినిమా-32, వారఫలం - 35, అగ్నిపర్వతాల నుంచి విద్యుచ్ఛక్తి - 38, ధర్మపథం-40, హైదరాబాద్ నోట్‌బుక్ - 42, పాలాజీని డైరీ - 44, ప్రశ్నావళి-46, ఈనాటి వనితాలోకం - 48, అవీ-ఇవీ-అన్నీ-50.